GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 29 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 29-09-2024 | పేజీలు : 3

## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి

### స్వాగతం పలికిన సీఎం రేవంత్



**టి మీడియా, సెప్టెంబర్ 28,హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఒక్కరోజు పర్యటన నిమిత్తం రాష్ట్రప తి ద్రౌపది ముర్ము, ఈరోజు ఉదయం హైదరాబాద్ కు వచ్చారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి ఘన స్వాగతం పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు. తర్వాత మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట్‌లో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవనున్నారు. అనంతరం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకుని.. భారతీయ కళా మహోత్సవాన్ని ప్రారంభిస్తారు.

# పట్టాల ప్రదానోత్సవం

- అందించిన రాష్ట్రపతి ముర్ము
- పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి






**టీ మీడియా,సెప్టెంబర్ 28,హైదరాబాద్:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్? వచ్చారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట సమీపంలో జస్టిస్ సిటీలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతి పర్యటనలో మినిస్టర్ ఇన్ వెయిటింగ్‌గా మంత్రి సీతక్క ఉన్నారు. కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, నల్సార్ వైఎస్ చాన్స్‌లర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? అలోక్ అరాధే, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింహ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.వాసంతి, నల్సార్? యూనివర్సిటీ ఉపకులపతి క్రిష్ణదేవరావు తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తీర్ణులకు పతకాలు..**

ఉత్తీర్ణులైన అభ్యర్థులకు దాదాపు 57 బంగారు పతకాలను రాష్ట్రపతి ముర్ము అందించారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎం, ఎంబీఏ, బీఏ ఎల్ఎల్‌బీ, బీబీఏ, పీజీ డిప్లొమా ఇన్ క్రిమినల్ జస్టిస్ మేనేజ్‌మెంట్ కోర్సులు విజయవంతంగా పూర్తి చేసుకున్న ఉత్తీర్ణులైన 592 మంది పట్టభద్రులకు రాష్ట్రపతి పట్టాలు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి బొల్లారం వెళ్లనున్నట్టు సమాచారం.

# హైడ్రా హైడ్రోజన్ బాంబు




- అండగా ఉంటాం : హారీశ్ రావు
- బాధితులతో హారీశ్ రావు

**సమావేశం**

**టీ మీడియా,సెప్టెంబర్ 28,హైదరాబాద్:** హైడ్రా రాష్ట్రంలో హైడ్రోజన్ బాంబులా మారిందని దుయ్యబట్టారు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు . తాజాగా. కష్టపడి కట్టుకున్న ఇళ్లు కూల్చేస్తే ఎలా అని మండిపడ్డారు. కూకట్‌పల్లి పరిధిలో బలవన్మరణానికి పాల్పడిన బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని అన్నారు.

బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు. హైడ్రా కూల్చివేతల బాధితులతో ఆయన మాట్లాడారు. వారిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో బాధితులు కన్నీళ్లతో తమ గోడును వెళ్లబోసుకున్నారు.

నలభై ఏళ్లుగా మూసీ ప్రాంతంలో ఉంటున్న తమను బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. తమ రెక్కల కష్టంతో పైసా పైసా కూడబెట్టుకుని కట్టిన ఇళ్లను తమ కళ్లముందే కూల్చేవేస్తామని ప్రభుత్వం నోటీస్ లు జారీ చేసిందని గోల్లుమన్నారు . ఇన్నేళ్లలో ఎప్పుడు లేనిది ఇప్పుడు ఈ ప్రభుత్వం పేదల ఉసురు తీసేందుకు సిద్ధమైందంటూ బోరున విలపించారు.. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ జోక్యం చేసుకుని తమను కాపాడాలని హరీశ్ ను వేడుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల ఇండ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం బాధితుల వద్దకు వస్తుందన్నారు. అఖిలపక్షాలతో మాట్లాడిన తర్వాతే మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలపై సర్కార్ ముందుకు వెళ్లాలని హరీశ్‌రావు తెలిపారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడూ తాము ప్రజలను ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు. మూసీ నిర్వాసితులకు బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా రక్షణగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

సుందరీకరణ పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసీ నదిలో పేదల రక్తం, కన్నీళ్లను పారిస్తోందని ఫైర్ అయ్యారు. ఒక్కొక్క పైసా కూడబెట్టి ఎంతో కష్టపడి, ఎన్నో ఆశలతో కట్టుకున్న ఇళ్లను రాత్రికి రాత్రే కూల్చేస్తే పేదలు ఎక్కడి పోవాలని ప్రశ్నించారు. . సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ పనుల కారణంగా విశ్వనగరం హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతింటోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా వందరోజుల్లోనే ఆరు హామీలను అమలు చేస్తామని చెప్పిన అంశంపై దృష్టిపెడితే బాగుటుందన్నారు.

ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలని, వారి గోసలు కాదని చెప్పారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు.

మీ సోదరుడికి నోటీసులు ఇచ్చి, పేదల ఇంటికి బుల్డోజర్లు పంపుతారా అని ప్రశ్నించారు.

కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. సీఎం రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో పాలన చేస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న అంశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రజలు రోగాలబారిన పడుతున్నప్పుడు వాటిపై దృష్టి పెట్టే ఆలోచన ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. హైదరాబాద్ ఖ్యాతిని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నారని చెప్పారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించిన తర్వాతే మూసీపై ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు.

కూకటపల్లిలో హైడ్రా బాధితురాలు బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది రేవంత్ రెడ్డి చేసిన హత్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు బిడ్డలకు ఇల్లు కట్టించి పెండ్లిళ్లు చేసిందని, ఆ ఇల్లు కూలగొడితే తన బిడ్డల భవిష్యత్తు ఏం అవుతుందని బాధతో ఆత్మహత్య చేసుకుందని వాపోయారు. మొన్న కూడా ఒక ఆమె ఇల్లు కూలకొట్టే సరికి గుండె పోటుతో చనిపోయిందన్నారు. ఇవ్వన్నీ రేవంత్ రెడ్డి పిచ్చి నిర్ణయాల వల్లే జరుగుతున్నాయన్నారు. రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల ప్రచారంలో బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ప్రచారం చేస్తున్నాడని, మరి తెలంగాణలో ఏం జరుగుతున్నదని ప్రశ్నించారు. నేడు తెలంగాణలో కూడా బుల్డోజర్ రాజ్యం నడుస్తుందన్నారు. ముందు తెలంగాణకు వచ్చి బుల్డోజర్లు ఆపి ఆ తరువాత బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ఇక్కడ ప్రచారం చేయాలన్నారు. హైడ్రా బాధితులంతా తమ కుటుంబ సభ్యులని, మీకోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడు తెరిచే వుంటాయన్నారు. ఎప్పుడైనా రావచ్చని, తాము మీ వెంటే ఉంటామని భరోసానిచ్చారు. బాధితులకు రక్షణ కవచంలా ఉంటామని చెప్పారు. లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందని చెప్పారు.హైడ్రా బాధితులకు న్యాయపరంగా మద్దతుగా ఉండడానికి హరీష్ రావు ఆధ్వర్యంలో లీగల్ సెల్ బృందాన్ని ఏర్పాటు చేసింది. బాధితులు అవసరమైతే ఈ కింది నంబర్లకు ఫోన్ చేయాలంటూ సూచించారు..

న్యాయపరమైన ఖర్చులు అన్ని కూడా పార్టీ భరిస్తుందని హరీశ్ రావు వెల్లడించారు. బాధితులు ఒక్కరూపాయి కూడా పెట్టె అవసరం లేదన్నారు. ఈ లీగల్ సెల్ బృందం 24 గంటలు బాధితులకు తెలంగాణ భవన్ లో అందుబాటులో ఉంటుంది.

# టెర్రరిస్టులు ఎక్కడ నక్కినా..

# సర్జికల్ స్ట్రైక్స్ చేస్తాం..




**జమ్మూలో ప్రధాని మోదీ**

**టి మీడియా సెప్టెంబర్ 28,జమ్మూ కాశ్మీర్ :** జమ్మూకాశ్మీర్‌లో ప్రచారాన్ని ముగించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. జమ్మూలో జరిగిన సభలో కాంగ్రెస్–%చీజ% కూటమిపై మండిపడ్డారు మోదీ.జమ్మూ కాశ్మీర్‌లో ప్రచారాన్ని ముగించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. జమ్మూలో జరిగిన సభలో కాంగ్రెస్–కూటమిపై మండిపడ్డారు మోదీ. మూడు కుటుంబ పార్టీల పాలనతో జమ్మూ కాశ్మీర్ ప్రజలు విసిగిపోయారని అన్నారు మోదీ. కాంగ్రెస్ హయాంలో చొరబాట్లు తరచుగా జరిగేవన్నారు. బీజేపీ అధికారం లోకి వచ్చాక .. టెర్రరిస్టులు ఎక్కడ నక్కినా వాళ్ల స్థావరాల మీద సర్జికల్ స్ట్రయిక్స్ చేస్తున్నామన్నారు. నవభారతంలో చొరబాట్లుకు తావులేదని , టెర్రరిస్టులకు సర్జికల్ స్ట్రయిక్స్‌తో గుణపాఠం చెప్పామని మోదీ అన్నారు. ఇదే రోజు అంటే సెప్టెంబర్ 28వ తేదీన సర్జికల్ స్ట్రయిక్స్ జరిపిన విషయాన్ని గుర్తు చేశారు. తొలిదశ పోలింగ్ సరళి చూస్తే బీజేపీ ఘనవిజయం ఖాయమనిపిస్తోందన్నారు. అనంతరం హర్యానా అసెంబ్లీ ఎన్నికల కోసం హిసార్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అంతర్గత కలహాలనూ ప్రధాని మోదీ ప్రస్తావించారు. ముఖ్యమంత్రి కావడానికి కాంగ్రెస్‌లో పోరు నడుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. తండ్రి, కొడుకులిద్దరూ సీఎం సీటు కోసం కుస్తీ పడుతున్నారు. ఇద్దరూ కలిసి మిగతావి సెటిల్ చేసే పనిలో ఉన్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ఉన్న చోట స్థిరత్వం ఉండదని ప్రధాని మోదీ అన్నారు. నాయకుల మధ్య ఐక్యత తీసుకురాలేని పార్టీ రాష్ట్రంలో సుస్థిరతను ఎలా తెస్తుంది? హర్యానా ప్రజలు కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాల వలలో చిక్కుకోరు. దేశంలోనే అత్యంత మోసపూరిత, నిజాయితీ లేని పార్టీ కాంగ్రెస్ అని మోదీ ఆరోపించారు. దళితులందరినీ కాంగ్రెస్ ద్వేషిస్తోంది. కాంగ్రెస్‌లో దళితులు, వెనుకబడిన వారికి పూర్తిగా తలుపులు మూసుకుపోయాయన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని కాంగ్రెస్ రాజకుటుంబం చెబుతోందని, వారి ఆలోచనే దళితులు, వెనుకబడిన వర్గాలకు వ్యతిరేకమని ప్రధాని మోదీ అన్నారు.

# హైడ్రా అంటే భయం కాదు..

- -భవిష్యత్తుకు భరోసా..
- -స్పష్టం చేసిన కమిషనర్ రంగనాథ్

**టీ మీడియా, సెప్టెంబర్ 28, హైదరాబాద్ :** ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉంటుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఎక్కడ పేదలు నివసిస్తున్న ఇళ్లను కూల్చడం లేదని క్లారిటీ ఇచ్చారు. చెరువులను అక్రమంగా కబ్జా చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమన్నారు. మెయిన్ స్ట్రీమ్ మీడియా కంటే ఎక్కువగా సోషల్ మీడియానే హైడ్రాను ఎక్కువగా బూచిగా ప్రచారం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అమీన్ పూర్ లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయన్న హైడ్రా కమిషనర్, అన్ని వ్యవస్థలను మేనేజ్ చేస్తామన్న ధీమాతో కొందరు బడా వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారున్నారు. %చీ% కన్వెన్షన్ కూల్చినప్పుడు పక్కనే ఉన్న గుడిసెలను తొలగించలేదన్నారు. కొందరు అక్రమ వ్యాపారాలు చేస్తూ%ా% హైడ్రా వచ్చినప్పుడు కిరోసిన్, పెట్రోల్ తో ఆందోళన చేస్తున్నారన్నారు. కూకట్ పల్లి చెరువు దగ్గర ఉన్నవారికి ముందస్తు సమాచారం ఇచ్చామని రంగనాథ్ వెల్లడించారు. కొందరు సీరియస్‌గా తీసుకోలేదని, వారిని ఖాళీ చేయించిన తరువాతనే కూల్చివేతలు స్టార్ట్



చేశామన్నారు.హైడ్రా అనేది ఒక బూచిగా చూపించి బుచ్చమ్మను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. హైడ్రా అంటే భరోసా.. అయితే కొందరు హైడ్రాను బూచిగా చూపిస్తున్నారు అది సరైంది కాదన్నారు. పేద వాళ్ళను ఇబ్బందులు గురిచేసేందుకు హైడ్రా ఉండదన్నారు. ఇప్పటి వరకు హైడ్రా కూల్చిందీ ఖాళీగా ఉన్న భవనాలు మాత్రమే అన్నారు. మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఒవైసీ కాలేజీలు బఫర్ జోన్ లో ఉన్నట్లు మాకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. పిల్లల అకడమిక్ ఇయర్ నష్టం జరుగుతుందని ఆలోచన చేస్తున్నామన్నారు. అంతే తప్పా, అక్రమ కట్టడాలు ఎవరివైనా కూల్చివేస్తామన్నారు. పేదల పట్ల ఒకలా, పెద్దోళ్ల పట్ల మరోలా హైడ్రా వ్యవహరించదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమంగా నిర్మించిన పెద్ద వాళ్ళే ప్రథమ టార్గెట్ గా హైడ్రా కూల్చివేతలు చేస్తుందన్నారు. హైడ్రా సైలెంట్ గా ఏమి లేదని.. హైడ్రా తన పని తానూ చేసుకుంటూ పోతుందన్నారు..మూసీ నిర్వాసితులకు ఉపాధితో పాటు రూ.30లక్షల విలువైన డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని మూసీ రీ డెవలప్‌మెంట్ ఎం.డీ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి అధికారులు వెళుతున్నారని, ప్రతీ విషయం వివరిస్తున్నారని తెలిపారు. చట్టానికి లోబడే హైడ్రా అధికారులు పనిచేస్తున్నారని, మూసీ నిర్వాసితులను బలవంతంగా తరలించడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆక్రమణలకు గురైన మూసీని విస్తరింపజేయాలన్న ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తున్నామని దాన కిశోర్ తెలిపారు.మూసీపై ముఖ్య పత్రికల్లో వార్తలు రావడం ఆందోళన కలిగించిందని దాన కిశోర్ అన్నారు. నిజాం హయంలో భారీ వరదలు వచ్చాయి. అప్పట్లో ఎంత ఇబ్బంది అయిందో అందరికి తెలుసు. 5 యేండ్ల నుండి తెలంగాణ రాష్ట్రంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు, వరదల నుంచి హైదరాబాద్ ప్రజలను కాపాడుకునేందుకే మూసీ రీ డెవలప్‌మెంట్ చేపట్టిన దాన కిశోర్ స్పష్టం చేశారు.

మూసీ రివర్ ఫ్రంట్ పక్కనే ఈస్ట్, వెస్ట్ కారిడార్ నిర్మిస్తామని.. 55 కిలోమీటర్ల పొడవైన ఈస్ట్, వెస్ట్ కారిడార్లు నిర్మిస్తామని దానకిషోర్ తెలిపారు. దీనివల్ల హైదరాబాద్‌లో ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. మూసీ వెంట పార్కింగ్ సదుపాయాలు, పార్కులు నిర్మిస్తామని ఆయన తెలిపారు. మూసీ ప్రక్షాళన అనేది సుందరీకరణ కోసం చేస్తున్న పనులు కాదనే విషయం అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. మూసీ ప్రక్షాళనపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ టూర్ లో మూసీ పరివాహక ప్రాంత ఎమ్మెల్యేలు, మేయర్, కార్పొరేటర్లు ఉంటారని దాన కిశోర్ తెలిపారు.ఇప్పటి వరకు మూసీ పరివాహక ప్రాంతంలో 50 కుటుంబాలు తమ ఇష్టంగా షిఫ్ట్ అయ్యారు. మరో 200 కుటుంబాలు షిఫ్ట్ అయ్యేందుకు ముందుకు వచ్చారు. బఫర్ జోన్ లో ఉండి పట్టా భూమి ఉంటే తప్పకుండా డబుల్ పేమెంట్ చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉన్నదన్నారు. పారదర్శకంగా మాత్రమే వారిని షిఫ్ట్ చేస్తున్నామని, బలవంతగా పంపించడం లేదని దాన కిశోర్ స్పష్టం చేశారు.

## మరోసారి ఉద్యమానికి సిద్ధమవుతున్న

# గులాబీ దళం

### -కారుపార్టీ కొత్త వ్యూహం



**టీమీడియా,సెప్టెంబర్ 28,హైదరాబాద్:**తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్నా.. ఎన్నికల నాటి వేడి ఇంకా రాజుకుంటూనే ఉంది. పాలక ప్రతిపక్షాలు తగ్గేదేలె అంటున్నాయి. ఇలాంటి సందర్భంతో అత్యంత కీలకమైన స్థానిక ఎన్నికలు రాబోతుండటంతో.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పక్కా వ్యూహం సిద్ధం చేస్తోందట. ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు సన్నద్ధమవుతోంది. తనను పడగొట్టి.. కాంగ్రెస్ ఖిల్లా కట్టుకున్న ఆ జిల్లా నుంచే.. దాన్ని అమలు చేయబోతోందట..!రేవంత్ సర్కార్ వైఫల్యాలపై భారత రాష్ట్ర సమితి పోరాటానికి సిద్ధమవుతోంది. ప్రజావ్యతిరేక విధానాలతో పాటు మంత్రుల వ్యవహార శైలి, అవినీతి, అరాచకాలు, అవినీతిని ఎండగట్టే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఇప్పటి నుండే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు ప్లాన్ చేస్తోందట. కదనరంగంలో దిగేందుకు అధినేతలు కేసీఆర్, కేటీఆర్ రెఢి అవుతున్నారట. నియోజక వర్గాల పర్యటనకు సిద్ధమవుతున్నారట. ఇందుకు మరోసారి నల్లగొండ నుంచే ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధమవుతోందన్న టాక్ వినిపస్తోంది.రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య వార్ నడుస్తోంది. రైతుబంధు, హైడ్రా వంటి కీలకమైన అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నేతలు ముప్పేట దాడి చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరానికి సిద్ధమవుతోంది. ఇందుకు నల్లగొండ నుంచి శ్రీకారం చుట్టాలని బీఆర్ఎస్ భావిస్తోందట.రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ ఎదురుదాడికి సిద్ధమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లో ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ భావించారు. ఈ తొమ్మిది నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టేందుకు బీఆర్ఎస్ కార్యచరణ రూపొందిస్తోందట......

# గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు



**టీ మీడియా,సెప్టెంబర్ 28,గోదావరిఖని :** గోదావరి నదిలో తన స్నేహితులతో స్నానానికి వెళ్లి,గత గురువారం నాడు మధ్యాహ్నం గల్లంతైన సుదర్శి బాలరాజు కోసం గోదావరిఖని ఏసీపి ఎం.రమేష్ ఆధ్వర్యంలో ... గోదావరిఖని 2 టౌన్ పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.గల్లంతయిన ప్రదేశం అయిన సమ్మక్క గద్దల వద్ద గోదావరి నదిలో గజ ఈతగాల్ల తో వెతికించడం జరిగింది.శనివారం ప్రత్యేకంగా తెప్పించిన స్పీడ్ బోటు తో కూడా గోదావరి నది బ్రిడ్జి దగ్గర నుండి సుందిళ్ళ బ్యారేజ్ వరకు వాళ్ళ బంధువులతో కలిసి, ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.కానీ మృతిని జాడ ఎక్కడ తెలియలేదు.ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటి ప్రవాహం విడుదల చేయడం వలన నీటి ప్రవాహ వేగానికి ఇంకా ముందుకు వెళ్లి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఇందులో ఫైర్ స్టేషన్ సిబ్బంది సహాయం కూడా తీసుకున్నారు.గోదావరి నది పరివాహక ప్రాంత సమీప పోలీస్ స్టేషన్లకు కూడా సమాచారం ఇచ్చామని,ఏదైనా గుర్తుతెలియని శవం కనబడితే,సమాచారం ఇవ్వవలసిందిగా కోరామని,గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాదరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపి ఎం.రమేష్,గోదావరిఖని టూ టౌన్ సిఐ.ఎన్.ప్రసాద్ రావు ఎస్ఐ లు వెంకటేశ్వర్,ఫరీద్, కానిస్టేబుళ్లు కృష్ణారెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, భార్గవ్,రవి,రాజేందర్, రాజయ్య,కిరణ్ కనకయ్య,రాజ్ కుమార్ లు, ఫైర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది,గజ ఈతగాళ్ళు, స్పీడ్ బోర్డ్ డ్రైవర్ వంశీ పాల్గొన్నారు.



## తిరుమలలో లడ్డు ప్రసాద విషయంలో పూజలు

**టీ మీడియా, సెప్టెంబర్ 28, పెద్ద దోర్నాల :** పెద్ద దోర్నాల గ్రామంలోని.శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం.వైఎస్ఆర్సిపి . మండల. కన్వీనర్.గంటా వెంకటరమణారెడ్డి. మాట్లాడుతూ. తిరుమల లడ్డు ప్రసాదం విషయంలో .చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని కోరుతూ దోర్నాలలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శనివారం వైసీపీ నాయకులు పూజ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో దోర్నాల మండల కన్వీనర్ ఘంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మాజీ ఎంపీపీ. జోగి. వెంకట నారాయణ మాజీ సర్పంచ్ యక్కండి లింగారెడ్డి. రాంభూపాల్ రెడ్డి. లాలు నాయక్. వైఎస్ఆర్సిపి.కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# మన్ కి బాత్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిలి**



**టీ మీడియా,సెప్టెంబర్ 28,ఆత్మ కురు :**-నేడు జరగబోయే దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ పరిధిలోని బిజెపి సీనియర్ నాయకులు,పదాధికారులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మండల బూత్ స్థాయి,అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,ఇన్చార్జిలో కన్వీనర్లు,కో కన్వీనర్లు,మహిళా మోర్చా,కిసాన్ మోర్చా ఓబిసి యువ, ఎస్సీ,ఎస్టీ మరియు మైనార్టీ మోర్చాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,ఇన్చార్జీలు కన్వీనర్లు,కో కన్వీనర్లు శక్తి కేంద్రాల ఇన్చార్జులు మరియు ప్రతి ఒక్క బీజేపీ కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా మన్ కి బాత్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన అన్నారు.అదేవిధంగా ఆగస్టు 15వ తారీకు వరకు బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం పొడిగిస్తున్నట్లు తెలంగాణ బిజెపి రాష్ట్ర శాఖ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కావున ప్రతి ఒక్క కార్యకర్త జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కొనసాగించాలని లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేయాలని కార్యకర్తలకు పలు సూచన సలహాలు తెలియజేశారు.



## ఎస్టీ కాలనీలో సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన

**టీ మీడియా,సెప్టెంబర్ 28, పెద్ద దోర్నాల :** దోర్నాల మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దోర్నాల గ్రామం ఎస్టీ కాలనీలో సీజనల్ డిసీజెస్ అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్ర్యమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు మరియు సూపర్వైజర్ ఇశ్రాయేలు మాట్లాడుతూ ఈ సీజన్లో వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున కాచి చల్లార్చి వడపోసిన నీరు తాగాలని మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కూడా చెప్పారు. ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించినారు. ఆరోగ్యవిద్యా గురించి ప్రజలకు చెప్పినారు. మలేరియా, డెంగ్యూ రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పినారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, సూపర్వైజర్ ఇశ్రాయేలు, ఆరోగ్య కార్యకర్త వాలీ బాయి, ఆశ కార్యకర్త సరోజినీ, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాత పుస్తకాలు పెన్నులు,పంపిణీ

**టీ మీడియా,సెప్టెంబర్ 28, పెద్దదోర్నాల :**



దోర్నాలమండలం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల. నల్లగుంట్ల నందు. పెరుమాళ్ళు. సత్యనారాయణ . ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులందరికీ రాత పుస్తకాలు. పెన్నులు. ఉచితంగా అందజేశారు. వారు మాట్లాడుతూ ...ప్రభుత్వ పాఠశాలలో చదువుటకు నిరుపేదలకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. యూనిఫారాలు, బూట్లు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. మీరందరూ బాగా చదువుకోవాలన్నారు. పేదలకు ఆస్తి అనేది చదువు ఒక్కటేనన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలి మీ ఊరికి మీ గ్రామానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. గత 20సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సహాయం చేసిన దాతలు . తరపున ప్రధానోపాధ్యాయులు. రెహమాన్ . ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు. అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పి హెచ్ సి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు

**టీ.మీడియా.సెప్టెంబర్28.చింతూరు:**



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎస్ ఉదయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ,ఎర్రంపేట కస్తూరిబాయి స్కూల్ లో వైద్య సిబ్బంది హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాల్లో కొంతమంది విద్యార్థులు అనీమియా రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్య అధికారి తెలియజేశారు. అలాగే కొంతమంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి . ఉచితంగా మందులు అందజేసారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు టెస్టులు చేసి మందులు ఇచ్చారు. జ్వరంతో ఉన్న విద్యార్థులను ఏరియా హాస్పిటల్ చింతూరుకు రిఫర్ చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి పిల్లలకు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని , చేతులను పరిశుభ్రంగా తెలుసుకోవాలని ,అలాగే ఎలర్జీ ఉన్నవారు ఒకరి దుస్తులు మరొకరు వేసుకోకూడదని, ఎవరు దుప్పటి. టవళ్లు. సబ్బులు వారే వాడుకోవాలని సూచించారు. కొంతమంది విద్యార్థులకు గొంతు నొప్పి వాపు ఉండడం జరుగుతుందని, వేడి చేసిన నీళ్లు ఉప్పు కలుపుకొని నోటిలో పోసుకుని పుక్కిలించి ఉయ్యాలని. అలాగే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ఆహారం ఎక్కువగా తీసుకోవాలని ముఖ్యమైన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే కంటికి సంబంధించిన ఆప్తాల్మిక్ కిషోర్ ఐ స్క్రీనింగ్ కూడా చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఉదయ్ కుమార్ రెడ్డి . ఎం పి హెచ్ సి ఓ. సిహెచ్ వెంకటేశ్వరరావు. హెచ్ వి. పి.సరోజినీ. గంగరాజు. ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

- నివాళ్లు అర్పించిన సీపీఐ(ఎం) నాయకులు

**టీ మీడియా, సెప్టెంబర్ 28,కారేపల్లి :**



కారేపల్లి మండలం పెద్దమడెంపల్లికి చెందిన యువకుడు ఎజ్జు తేజ(24) శుక్రవారం రాత్రి చౌట్టప్పల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎజ్జు రత్నం%-%పుష్ప దంపతుల కుమారుడ్కెన ఎజ్జు తేజ ఓ ప్రయివేటు టెలికాం కంపెనీలు సిగ్నల్ టెక్నిషియన్ గా పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఖమ్మం నుండి హైదరాబాద్కు బస్లో ప్రయాణిస్తున్నాడు. చౌటప్పల్ వద్ద తేజ ప్రయాణిస్తున్న బస్ఇంజన్లో లోపం రావటంతో అగిపోయింది. కొందరు ప్రయాణికులు కింది దిగి పరిశీలిస్తుండగా వెనక నుండి వేగంగా వచ్చిన కంట్కెనర్ ప్రయాణికులను ఢీ కొట్టింది.ఈప్రమాదంలో పెద్దమడెంపల్లికి చెందిన తేజా అక్కడికక్కడే మృతి చెందాడు. చేతికి వచ్చిన కుమారుడు మృతితో తల్లిదండ్రులు విలపిస్తున్న తీరు అక్కడి వారిని కలచివేసింది. మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, కేసగాని ఉపేందర్, బత్తుల శేఖర్, బీఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, ఉన్నం నాగేశ్వరరావులు సందర్శించి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## రాజీమార్గమే ఉత్తమ మార్గం

**-లోక్ అదాలత్ లో 176 కేసులు పరిష్కారంలి**



**టీమీడియా,సెప్టెంబర్ 28,ఆత్మకూరు:** వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి లోక్ అదాలత్ లో మొత్తం 176 కేసులు పరిష్కరించబడినట్లు కోర్ట్ అదాలత్ సిబ్బంది తెలిపారు. వాటిలో క్రిమినల్ 24,సివిల్ 02,అడ్మిషన్లు 147,బ్యాంకు పి ఎల్ సి లు 04, మొత్తం 176 కేసులు పరిష్కరించబడ్డాయి.వీటిలో క్రిమినల్ సివిల్ అడ్మిషన్ల కేసుల నందు 3,01,000 బ్యాంకు పి ఎల్ సి ల ద్వారా 9,05,000 రూపాయలుగా లోక్ అదాలత్ సిబ్బంది రాణి తెలిపారు.

## సైబర్ నేరాలు బాల్య వివాహాలపై అవగాహన




**టీ మీడియా,సెప్టెంబర్ 28, ఆత్మకూరు :**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో శనివారం రోజు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కురుమయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్యవివాహాలు నిర్మూలించాలని ఏదైనా విద్యార్థులకు అపాయం కలిగినప్పుడు 100 కు కాల్ చేయాలని సిఐ అన్నారు.విద్యార్థులు కచ్చితంగా సైబర్ నేరాలు మోసాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఏ విషయంలోనైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సైబర్ నేరాల పట్ల నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సెల్ఫోన్ వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. గుర్తుతెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం పిన్ నెంబర్ సి వి వి బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు.ఏ విధమైన మీరు మీ బ్యాంక్ ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఎలాంటి ఆపాద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులను తీర్చిదిద్దుకోవాలని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని మహిళలపై చిన్న పిల్లలపై జరుగుతున్న అగైత్యాలను అరికట్టాలని ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఆయన అన్నారు. ఇట్టే కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ శిరీష పోలీస్ సిబ్బంది రఘు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ కోసం సీఎంకు లేఖ



**టీ మీడియా,సెప్టెంబర్ 28,ఆత్మకూరు:** పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ చేయడం మరియు సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ పంపినట్లు ఆత్మకూరు బార్ అసోసియేషన్ మరియు సీనియర్ న్యాయవాది తిప్పారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన కోర్టు ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆత్మకూరు బార్ అసోసియేషన్ న్యాయవాదుల నుండి ముఖ్యమంత్రి కి ఆత్మకూరు రెవెన్యూ డివిజన్, సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని లేఖ పంపినట్లు ఆయన తెలిపారు. ఇట్టి లేఖ ప్రతులను విలేకరులకు అందజేశారు. ఇట్టి లేఖలోని ప్రధానంగా ప్రధాన విషయాలను ఆయన తెలియజేశారు. ఆత్మకూరు ఇదివరకు పెద్ద పట్టణము తాలూకా ప్రధాన కేంద్రం, అయితే ఇటీవల కొత్త మండలాలు జిల్లాల ఏర్పాటుతో ఆత్మకూరు చిన్న పట్టణంగా మారిపోయింది. కావున ఆత్మకూరు న్యాయవాదులు మరియు ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు ప్రధానంగా ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని మరియు సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని ఇట్టి కోర్టుకు అనుబంధంగా కొత్తకోట, మదనాపూర్, అమరచింత ,పెబ్బేరు మండలాలను చేర్చాలని పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి సబ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రజలు కొత్త రెవెన్యూ డివిజన్ కోసం చాలా రోజుల నుంచి డిమాండ్ చేస్తున్నారని , చాలా ప్రయత్నాలు చేసి విఫలమైనట్లు ఆయన పేర్కొన్నారు.ఇటీవల జరిగిన శాసనసభ ,పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నాయకులు హామీ ఇచ్చారని కావున ఆత్మకూరు కు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారు కోరినట్లు తెలిపారు. ఇటీ లేఖ ప్రతులను తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ జిల్లేల చిన్నారెడ్డి, స్థానిక మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి, వీరికి పంపినట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూర్ బార్ అసోసియేషన్ సభ్యులు సి రామేశ్వర్ రెడ్డి, డి అశోక్ కుమార్, జీకే రాములు,వై విజయభాస్కర్ రెడ్డి, మొగిలి గంగాధర్ గౌడ్, సాయి కృష్ణ, శంకర్ లింగం, ముక్తేశ్వర్, రామచందర్, పాల్గొన్నారు.

## పసితనంలో దేశం కోసం యోచించిన భగత్ సింగ్

**- జయ రాములు**




**టీ మీడియా,సెప్టెంబర్ 28,ఆత్మకూర్:**12 ఏళ్ల పసితనంలోనే దేశం గురించి ఆలోచించిన దేశభక్తుడు, పోరాటయోధుడు భగత్ సింగ్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు అన్నారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కుతుబ్ అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 12 ఏళ్ల వయసులో భారతీయులు అమరులైన జలియన్వాలాబాగ్ను సందర్శించి ప్రభావితుడయ్యారన్నారు. మహాత్మా గాంధీ, బాలగంగాధర్ తిలక్ తదితర నాయకులు దేశం కోసం పోరాడుతుండగా విభిన్న పోరాట మార్గాన్ని భగత్ సింగ్, ఆజాద్, చంద్రశేఖర్, రాజ్గురు, సుఖదేవ్ తదితర యువత ఎంచుకున్నారన్నారు. స్వాతంత్రం కావాలని బ్రిటిష్ పార్లమెంటుపై భగత్ సింగ్ పొగ బాంబులు విసిరి పారిపోకుండా పట్టుబడి, స్వరాజ్య ఆకాంక్షను చాటారన్నారు. తీహార్ జైల్లో ఆయనను పెట్టారన్నారు. క్షమాభిక్ష కోరితే వదిలిపెట్టే అవకాశం ఉన్నా, ఆ పని చేయలేదని దేశం కోసం ఉరికొయ్యను ముద్దాడటానికే సిద్ధపడ్డారన్నారు.తన తల్లిదండ్రులు క్షమాభిక్ష కోరేందుకు కూడా అంగీకరించని త్యాగశీలి, పోరాటయోధుడు భగత్ సింగ్ అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన దేశభక్తుడు, పోరాటయోధుడు భగత్ సింగ్ అని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజంలో మార్పు కోసం, ప్రజల సమస్యలపై పోరాడాలన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి కుతుబ్, ఆత్మకూరు పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు రవి, కార్యదర్శి యూనుస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి శ్రీహరి, డిహెచ్పిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రవీందర్, సిపిఐ జిల్లా నేత లక్ష్మీనారాయణ శెట్టి, సిపిఐ పట్టణ అధ్యక్షుడు లింగన్న, ఐ వై ఎఫ్ నాయకులు ఇమామ్, ఎండి పాషా , జహంగీర్, జమీల్, చరణ్ ,మహమ్మద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**టీ మీడియా,సెప్టెంబర్ 28,ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం నూతన విద్యాశాఖ అధికారిగా ఆత్మకూరు పట్టణానికి చెందిన కొండాపురం బాలరాజు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆత్మకూరు మండలం బి ఆర్ ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్ మండల పార్టీ ఆధ్వర్యంలో శాలువతో సన్మానించి పుష్పగుచ్చంతో సత్కరించారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ,ఆత్మకూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ జి వేణుగోపాల్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలను సందర్శించిన డీపీవో



**టీ మీడియా, సెప్టెంబర్ 28,కారేపల్లి :** కారేపల్లి మండలం తవిసిబోడు(రేలకాయలపల్లి) వద్ద నూతనంగా నిర్మించిన ఏకలవ్య పాఠశాలను డీపీవో ఆశాలత శనివారం సందర్శించారు. నిర్మాణం పూర్తి అయిన ఏకలవ్య పాఠశాల భవనాలను అక్టోబర్ 2వ తేదిన అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించనున్నారు. పాఠశాల నిర్మాణ పనులు, వసతులను డీపీవో పరిశీలించారు. డీపీవో వెంట డీఎల్పీవో రాంబాబు, ఎంపీడీవో రమేష్, ఎంపీవో రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



**టీ మీడియా, సెప్టెంబర్ 28,కారేపల్లి :** కారేపల్లి మండల టీపీటీఎఫ్ మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. కారేపల్లిలో జరిగిన సమావేశంలో కారేపల్లి మండల అధ్యక్షులుగా మల్లం హరీష్, ప్రధాన కార్యదర్శిగా అన్నవరపు దామోదర్రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా టీ.వెంగళరావు, పరిశీలకులుగా వీ.శ్యాంసుందర్లు వ్యవహరించగా రాష్ట్రనాయకురాలు ఎం.పద్మ పాల్గన్నారు. ఉపాధ్యాయుల రేషన్ల్కెజషన్లో జరిగినలోటుపాట్లను సవరించాలని, పాఠశాలలో నిలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పాఠశాలలకు పారిశుధ్య సిబ్బందిని నియమించాలని సమావేశంలో తీర్మానించారు.

## గురుకుల ఉపాధ్యాయుల నిరసన



**టీ మీడియా, సెప్టెంబర్ 28,కారేపల్లి :** గురుకులాలలో నెలకొన్న సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురుకుల విద్య జేఏసీ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్ గిరిజన గురుకుల పాఠశాలలలో ఉపాధ్యాయులు చాక్డౌన్ పెన్డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. గురుకులాలు ఏకరూపు నిబంధనలు అమలు చేయాలని, నూతన పని వేళలు తీసివేయాలని, 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ప్లేకార్డు చేబూని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఈఐటీఏ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మన ఇల్లు మన గౌరవం



**టీ మీడియా,సెప్టెంబర్ 28,పెద్ద దోర్నాల :** దోర్నాల మండలంలోని యడవల్లి గ్రామ పంచాయతీలో.ఈరోజు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో తెలుగుదేశం కన్వీనర్ ఏరువా మల్లికార్జున్రెడ్డి..ఎంపీడీవో . ఎం . నాసర్ రెడ్డి. హౌసింగ్.ఏ.ఈ ఏ. శివశంకర్. పాల్గొని. యడవల్లి లేఅవుట్ కాలనీలో కొనసాగుతున్న గృహ లబ్ధిదారులు అందరితో మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో సచివాలయం సెక్రెటరీ.సచివాలయం.సిబ్బంది. లబ్ధిదారులు. ప్రజలు స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



**టీ మీడియా, సెప్టెంబర్ 28, వైరా :** వైరా సుందరయ్య నగర్ లో నివాసం ఉంటున్న చెరుకుమల్లి సీతయ్య 42 శనివారం ఉదయం 7:30 గంటల సమయంలో ఇంటి ఆవరణంలో నీళ్ళు కొడుతున్న సందర్భంలో మదీనా వెల్డింగ్ షాప్ బోర్డును తకగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ కి గురి అయి కళ్ళ ముందే విలవిలలాడుతూ ప్రాణాలు విడచడంటూ కుటుంబ సభ్యులు ,ఇరుగు పొరుగు వారు బోరున విలపిస్తూ తెలిపారు . మృతుడుడిది సొంత ఊరు కొణిజర్ల మండలం చిన్నామునగాల కాగా కొన్ని సంవత్సరాల క్రితం స్వగ్రామం విడచి వచ్చి వైరా సుందరయ్య నగర్ లో స్థిర నివాసం వేర్పర్చుకున్నారని.మృతునికి భార్య శైలజ 35,కొడుకు వైష్ణవ్ 5 అన్నారు.సంఘటన స్థలాన్ని చేరుకున్న వైరా సీఐ,ఎస్ఐ మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



### ముదిగొండ రెవిన్యూ కార్యాలయంలో...

## భగత్ సింగ్,గుర్రం జాషువా జయంతి వేడుకలు

**టీ మీడియా, సెప్టెంబర్ 28, ముదిగొండ:** మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సునిత ఆధ్వర్యంలో భగత్ సింగ్ మరియు గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో భాగంగా ఇరువురి చిత్ర పటాలకు పూల మాలలు వేసి రెవిన్యూ సిబ్బందితో కలిసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం తహసీల్దార్ సునిత మాట్లాడుతూ భగత్సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు..అలాగే సమాజ సంస్కరణకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకుని అసమానతలపై గళమెత్తిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది యూ.డి.సీ నాగలక్ష్మి,జూనియర్ అసిస్టెంట్లు జాన్ పాషా, రమా దేవి,అబ్బాస్, ఆర్ఏ కర్ణ,సత్యానందం,ధరణి ఆపరేటర్ ప్రవీణ్,రఫీ అటెండర్లు జానిమియా,హారిక పాల్గొన్నారు.